**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది: సెప్టెంబర్ 9, 2016
విజయవాడ

# ఎపికి ప్రత్యేక ప్యాకేజి ఒక దగా

## రేపటి 'రాష్ట్ర బంద్'ను జయప్రదం చేయండి

బుధవారం (7వ తేదీ) రాత్రి కేంద్ర మంత్రులు అరుణ్‌జైట్లీ, వెంకయ్యనాయుడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో పేర్కొన్న అంశాల్లో సైతం అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ గాని, గిరిజన యూనివర్సిటీ గాని, కడప ఉక్కు పరిశ్రమ గానీ ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారో తెలపలేదు. రైల్వే జోన్ గురించి అసలు ప్రస్తావనే లేదు. లోటు బడ్జెట్ ఎంత ఇచ్చామో చెప్పారు గాని ఇంకా ఎంత ఇస్తారు, ఎప్పుడు ఇస్తారు వివరాలు లేవు. ప్రత్యేక హోదాకు "ప్యాకేజీ" ప్రత్యామ్నాయం కాదు. రాష్ట్ర విభజన వల్ల ఆంధ్ర ప్రజలకు జరిగిన నష్టాన్ని పూడ్చాలంటే ప్రత్యేక హోదా ద్వారా వచ్చే రాయితీలు తప్పక అవసరం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ప్యాకేజీ పేరుతో రాష్ట్ర ప్రజల్ని 'దగా' చేయాలని బిజెపి చేస్తున్న ప్రయత్నాలను బంద్ ద్వారా త్రిప్పికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

పోలవరం ప్రాజెక్టు విషయంలో మరింత గందరగోళం, అస్పష్టత నెలకొన్నది. తాజా ప్రకటనతో పోలవరానికి కేంద్రం ఇచ్చే మొత్తంపై సందేహాలు నెలకొన్నాయి. కొత్త అంచనాల ప్రకారం నిధులు ఇస్తారా? లేక పాత అంచనాల ప్రకారమా? అన్నది అనుమానం. 2014 ఏప్రిల్ 1 నుండి పోలవరానికి నూటికి నూరు శాతం నిధులు సమకూరుస్తామని ప్రకటించారు. కేంద్ర జల వనరుల శాఖ వారి అంచనా ప్రకారం ఆనాటికి ప్రాజెక్టు అంచనా రు.16,010 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వ తాజా అంచనాల ప్రకారం పోలవరం ప్రాజెక్టు ఒక్క సాగునీటి విభాగం నిర్మాణానికే 28 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పోలవరం ప్రాజెక్టు నీటిపారుదల, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించే బహుళార్ధ సాధక ప్రాజెక్టు. కానీ కేంద్ర ప్రభుత్వం కేవలం నీటిపారుదల నిమిత్తం జరిగే ఖర్చు (ఇరిగేషన్ కాంపొనెంట్) మాత్రమే ఇస్తానని పేర్కొనడం పచ్చి మోసం.

ఇంత అన్యాయంగా ఉన్న ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం శోచనీయం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజి ఒక దగా. కేంద్ర వైఖరి ఎడల రాష్ట్ర ప్రభుత్వం అధికార దాహంతో సూటిగా వ్యవహరించటం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల రీత్యా వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రత్యేకహోదా సాధన సమితి తదితర ప్రజా సంఘాలు పిలుపు మేరకు శనివారం జరగనున్న బంద్‌లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి